**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.31-05-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/279- 13వ ఫైనాన్స్ కమీషన్ నిధులలో 2012-13 ఆర్థిక సంవత్సరము నందు 1500 కె.యల్. లీటర్ల సామర్థ్యము గల రిజర్వాయర్ యస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్. కాలేజి నందు నిర్మించుటకు అంచనా విలువ రూ.200.00 లక్షలతో సి.డి.యమ్.ఎ. గారు యాన్యువల్ డెవలప్‌మెంటు ప్లాన్ యందు మంజూరు చేసియున్నారు. (యాన్యువల్ డెవలప్‌మెంటు ప్లాన్) జతపర్చడమైనది.

రిజర్వాయర్ నిర్మాణము కొరకు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు పిలిచి శ్రీ వి.రామారావు, కాంట్రాక్టరు గార్కి వర్కు ఆర్డర్ యివ్వడమైనది. యస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్. కాలేజి నందు రిజర్వాయర్‌ని ప్రారంభించగా కాలేజి స్టూడెంట్స్ యూనియన్ అందోళన, ధర్నా చేసి పనిని నిలిపివేయడమైనది. శ్రీ యన్. వీరబాబు మరియు ఇతరులు కలసి హైకోర్టు నందు పి.ఐల్. నెం.177 దాఖలు చేయగా హైకోర్టు వారు కాలేజి ఎడ్యుకేషన్ కమీషనర్ మరియు మునిసిపల్ కమీషనర్ ఉభయులు నిర్ణయం తీసుకొనవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయడమైనది.

రిజర్వాయరు నిర్మాణమునకు 747.22 చ.గజములు (25.00మీ x 25.00మీ) స్థలము కావలసియున్నది. ఈ స్థలమునకు దాదాపు 100.00 లక్షలు రెవెన్యూ రేటు ప్రకారము చెల్లించవలసియున్నది. నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి మెరుగుగా లేనందున స్థలమునకు చెల్లించవలసిన ధర చెల్లించలేని స్థితిలో యున్నందున రిజర్వాయరు నిర్మాణమును ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ది.15.10.2013న రద్దుపరచి కాంట్రాక్టరునకు డిపాజిట్టు తిరిగి ఇవ్వడమైనది.

పైన తెలిపిన కారణముల దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనిని యాన్యువల్ డెవలప్‌మెంటు ప్లాన్ 2012-13 సంవత్సరమునకు రద్దు పరచవలసినదిగా కోరుతూ కమీషనర్ మరియు డైరక్టర్ మునిసిపల్ పరిపాలనాశాఖ హైదరాబాదు వారికి లేఖ ద్వారా తెలియజేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

మొగల్‌రాజపురం రిజర్వాయరునకు గ్రీన్‌ల్యాండ్స్ బోరుల నుండి సప్లై చేయు 200యం.యం. డయా ఎ.సి. పంపింగ్ మెయిన్ 1981వ సంవత్సరములో వేయుట వలన తరచుగా పగిలిపోయి మొగల్‌రాజపురం నీటి సరఫరాకు తీవ్ర అంతరాయము కలుగుచున్నందున ప్రస్తుతము ఉన్న పాత 200 యం.యం. డయా ఎ.సి. పైపు లైను స్థానములో 250 యం.యం. డయా డి.ఐ. పంపింగ్ లైను వేయుటకు, మొగల్‌రాజపురం ప్రాంత ప్రజలకు నీటి సరఫరాను మెరుగుపరచుటకు పైన తెలిపిన రద్దుకు ప్రతిపాదించిన ఆ పనికి బదులు అంచనా మొత్తముతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు అనగా మొగల్‌రాజపురం రిజర్వాయరునకు టిక్కిల్ రోడ్డు నుండి 250యం.యం. డయా డి.ఐ. పంపింగ్ మెయిన్‌ను వేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ మరియు కమీషనర్ అండ్ డైరక్టర్, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ వారికి క్రొత్త ప్రతిపాదనను మంజూరు కోరుతూ లేఖ వ్రాయుటకు కౌన్సిల్ వారికి వ్రాసిన డ్రాఫ్ట్ ప్రియాంబులు ఆమోదము కొరకు ఉంచడమైనది. (Rc.E.E.-III-155321 / 2008)

2/280- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్వా/సియంఇవై గ్రూపులలో సుమారు 3274మంది వర్కర్లు స్థాయీసంఘము వారి తీర్మానము నెం.1341, dt.24-5-2013 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుతున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు 2984 మంది వర్కర్లు మాత్రమే విధులు నిర్వహించుచున్నారు. సదరు వర్కర్ల యొక్క జాబితా జతపరచడమైనది. సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి యింటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట, డ్రైయిన్లు నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకు గాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడడమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుధ్య పనులు నిర్వహించుటకు గాను సుమారుగా 2984 వర్కర్లు 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషను వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి పారిశుధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు గ్రూపు యొక్క ఒక సంవత్సరము కాంట్రాక్టు పీరియడ్ అనగా ది.1-4-2013 నుండి ది. 31-3-2014 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం. 1341, dt. 24-5-2013 ప్రకారము ది. 31-3-2014 తో ముగిసినది.

సదరు వర్కర్లకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్ నెం.333 యం.ఎ అండ్ యు.డి.(జి.2) డిపార్టుమెంటు తేది.7-3-11 మరియు కౌన్సిలు వారి తీర్మానము నెం.75 తేది.14-6-2011 ననుసరించి కనీస వేతనము రూ.6700/-లు చెల్లించుట జరుగుచున్నది. కనీస వేతనముతో పాటుగా ఇన్సూరెన్సు (ఇ.యస్.ఐ) మరియు పి.యఫ్.కూడా యజమాని వాటా మరియు గ్రూపుల వాటాతో సహా కలిపి చెల్లించడం జరుగుచున్నది. గవర్నమెంటు వారి మెమో నెం. 2795/G2/2013 MA & UD (G2) Dept., dt. 22-2-2014 ప్రకారము వేతనము రూ.6700/- నుండి రూ.8300/- వరకూ పెంచుతూ ఉత్తర్వులు జారీచేయడమైనది. సదరు ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య పనులు నిర్వహించుచున్న వర్కర్లకు ది. 1-3-2014 నుండి రూ. 8300/- చెల్లించడం జరుగుచున్నది.

సదరు 443 గ్రూపుల యందు విధులు నిర్వహించుచున్న 2984 వర్కర్లకు గాను నెలకు రూ.2.50 కోట్లు చొప్పున ఒక సంవత్సర కాలమునకుగాను అనగా 1-4-2014 నుండి 31-3-2015 వరకు అవసరమగు వ్యయం సుమారుగా రూ.30.00 కోట్లు (ముప్పై కోట్లు). సదరు ఖర్చు నిమిత్తము బడ్జెట్ అంచనాను 2014-2015 సం. బడ్జెట్ అంచనాల యందు డ్వాక్వా సిబ్బంది వేతనముల క్రింది రూ.30.00 కోట్ల రూపాయలను మరియు ఇ.యస్.ఐ మరియు పి.యఫ్ రికవరీల చెల్లింపు నిమిత్తము రూ.8.00 కోట్లను ప్రొవిజన్ క్రింద కూడా చూపబడినదనియూ, కావున సదరు 443 గ్రూపులలో పనిచేయుచున్న 2984 మంది వర్కర్ల కాంట్రాక్టు పీరియడ్ మరియొక సంవత్సరము అనగా 1-4-2014 నుండి 31-3-2015 వరకు పొడిగించు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F15-40765/2003)

3/281- అర్జీదారుడు శ్రీ వై.శ్రీనివాస్ S/o వై.కోటేశ్వర రావు త.నెం. 20-3/2-31, అయోధ్యనగర్ నందు వారి స్థలమునకు ఆనుకొని ఉన్న 18'-0" వెడల్పు రోడ్డును 30'-0" వెడల్పుగా చేయుటకు కావలసిన 12'-0" వెడల్పు 58'-1" పొడువునా 76.37 చ.గ.ల విస్తీర్ణం గల వారి స్థలమునకు తూర్పువైపు ఉన్న 30'-0" వెడల్పు రోడ్డు అభివృద్ధి చేయుటకు ఎటువంటి నష్టపరిహారము కోరకుండా ఉచితంగా ఇచ్చు షరతులతో డాక్యుమెంటు నెం.7155/2013 తేది 19-11-2013న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారికి రిజిస్టరు చేసినారు. జి.ఓ.యం.ఎస్.నెం.168 యం.ఏ. ది. 7-4-2012 ప్రకారం పేరా 4(b) ననుసరించి 30'-0" వెడల్పు రోడ్డు తక్కువగా ఉన్న యెడల 30'-0" వెడల్పునకు తక్కువగా ఉన్న స్థలమును ఎటువంటి నష్టపరిహారము మరియు రిలాక్సేషన్స్ లేకుండా ఇచ్చు షరతులకు లోబడి కౌన్సిలు వారి నిర్ణయంతో స్వాధీన పరచుకొనవచ్చును.

కావున సదరు విషయముపై కౌన్సిలు వారి నిర్ణయము కొరకు కౌన్సిలు వారి ముందుంచడమైనది. (ఆర్‌సి.జి2-152966/2013)

4/282- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను, రెవిన్యూ సంబంధిత సివిల్ మిస్‌లేనియస్ సెకండ్ అప్పీల్ (CMSA) కేసులు మరియు యితర ఆర్థికపరమైన ముఖ్యమైన కేసులను వాదించుటకు కౌన్సిల్ తీర్మానము నెం.17/231, తేది.20-12-2013 ద్వారా శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారిని విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిలుగా 31-05-2014 వరకు కొనసాగించుటకు సదరు తీర్మానములో ఆమోదించడమైనది.

హైకోర్టు నందు పెండింగ్‌లో వున్న సుమారు 140 సివిల్ మిస్‌లేనియస్ సెకండ్ అప్పీల్ కేసులను శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారే వాదించుచున్నందున మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను వాదించుటకు ప్రభుత్వము వారు ఎవరినీ నియమించనందున, రెవిన్యూ సివిల్ మిస్‌లేనియస్ సెకండ్ అప్పీల్ (CMSA) కేసులు, శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారే చూచుటకుగాను, ఆర్థికపరమైన ముఖ్యమైన కేసులు మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను కూడా వాదించుటకుగాను హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955

నందలి సెక్షన్ 674 ననుసరించి శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారినే స్టాండింగ్ కౌన్సిల్‌గా తేది.31-10-2014 వరకు కొనసాగించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. (Rc.L3-137899/2011)

5/283- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.102, ది.14-05-2014లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు, కరువు భత్యము 63.344% నుండి 71.904% వరకు పెంచుతూ, ది.01-01-2014 నుండి 30-04-2014 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-05-2014 నుండి నగదు రూపములో జీతముతో పాటు పెంచిన కరువు భత్యమును చెల్లించుటకు గాను సదరు జి.ఓను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.C1-111204/2010)

6/284- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.103, ది.15.05.2014 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 63.344% నుండి 71.904% వరకు పెంచుతూ, అరియర్సు ది.01.01.2014 నుండి ది.30.04.2014 వరకు మే-2014లో చెల్లించబడు జూన్-2014వ నెల పింఛనుతో పాటు చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.103, ది.15.05.2014 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-16603/06)

7/285 - విజయవాడ నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-2 నెం.E11-109397/2013, ది.06-03-2013 గల యు.వో.నోటులో సింగ్‌నగరులో ధోబీఖానా నిర్మించుటకు విజయవాడ సెంట్రల్ ఎం.ఎల్.ఏ., శ్రీ మల్లాది విష్ణు గారి నిధుల నుండి రూ.15.00 లక్షలు మంజూరు కాబడినందున, సింగ్‌నగరులో ధోబీ ఘాట్ నిర్మించుటకు అనువైన ప్రదేశము గుర్తించి దానికి సంబంధించిన ప్లాను రూపొందించి పంపవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియచేయునది 56వ డివిజనులోని వాంబే కాలనీలోని ప్రాపర్టీ నెం.14, ప్లాటు నెం.బి270 ఎదురుగా ఉన్న ఖాళీ స్థలములో కొంత భాగములో క్రొత్తగా సింగ్‌నగరులో ఏర్పాటు చేసిన పోలీసు స్టేషను నిర్మాణము నిమిత్తము 447.27 చ.గ.ల స్థలము కేటాయించుటకు సిబార్ డిస్నీల్యాండ్ తూర్పు వైపు రోడ్డు ప్రాపర్టీ నెం.14లో 295.64 చ.గ.ల స్థలము ధోబీ ఘాట్ నిర్మాణము నిమిత్తము కేటాయించుటకు ప్రతిపాదించడమైనది.

కావున 56వ డివిజనులోని ప్రాపర్టీ నెం.14లో ప్లాటు నెం.బి270 ఎదురుగా ఉన్న ఖాళీ స్థలములో సిబార్ డిస్నీల్యాండ్ తూర్పు వైపు రోడ్డు వైపున 295.64 చ.గ.ల స్థలములో ధోబీ ఘాట్ విజయవాడ నగరపాలక సంస్థ వారిచే నిర్మాణము చేయుటకు కేటాయించుటకు ప్రతిపాదన ఆమోదించుట కొరకు మరియు 447.27 చ.గ.ల స్థలములో సింగ్‌నగరులో క్రొత్తగా ఏర్పాటు చేసిన పోలీసు స్టేషను కొరకు జిల్లా కలెక్టరు గారు నిర్ణయించిన రేటు ప్రకారము ఖరీదు చెల్లించు పద్ధతి పై ప్రభుత్వము వారి అనుమతికి, పోలీసు శాఖ వారికి కేటాయించుటకు ప్రతిపాదన ఆమోదించుట పై కౌన్సిలు వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి1-100843/2013)

సెక్రటరీ తరపున,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ 2014-2015 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ది.31-05-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచడమైనది.**

1/286- విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు 2013-2014వ సంవత్సరమునకు సంబంధించిన సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2014-2015వ సంవత్సరమునకు సంబంధించిన రెవిన్యూ ఆదాయములు మరియు రెవిన్యూ ఖర్చుల యొక్క డ్రాఫ్టు బడ్జెట్ అంచనాలు కమీషనరు గారిచే తయారు చేయబడి స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.1702, తేది: 26-03-2014 నందు ఆమోదించబడినది. తదుపరి కౌన్సిల్ వారి తీర్మానము నెం.1/266, తేది: 26-03-2014 నందు ఆమోదించబడినది.

ప్రస్తుతము సాధారణ నిధులు 2013-2014వ సంవత్సరమునకు సంబంధించిన సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2014-2015వ సంవత్సరమునకు సంబంధించిన క్యాపిటల్ ఆదాయములు మరియు క్యాపిటల్ ఖర్చుల యొక్క బడ్జెట్ అంచనాలు కమీషనరు గారిచే తయారు చేయబడి ఇందుతో ఉంచబడిన ఆదాయ వ్యయముల పట్టిక ప్రకారము కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.బి19-151151/2013)

సెక్రటరీ తరపున,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ ఆర్.యం.జె. నాయక్,
అదనపు కమీషనర్ (జనరల్) మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

ఆర్యా,

విషయము:- కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.31-05-2014 న జరిగిన కౌన్సిల్ సమావేశపు సాధారణ సమావేశపు తీర్మానములు మరియు ది.31-05-2014న జరిగిన కౌన్సిల్ ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

### తేది: 31-05-2014న జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు

1/279 నుండి - ఆమోదించడమైనది.
4/282 వరకు

5/283 మరియు - రికార్డు చేయడమైనది.
6/284

7/285 - ఆమోదించడమైనది.

### తేది: 31-05-2014న జరిగిన కౌన్సిల్ ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానము

1/286 - ఆమోదించడమైనది.

సం./- ఆర్.ఎం.జె. నాయక్,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎం. రఘునందనరావు,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //